# అన్ని వర్గాలకు పెద్దపీట

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

చేవెళ్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

చేవెళ్ల రూరల్/చేవెళ్లటౌన్/శంకర్‌పల్లి/మొయినాబాద్, అక్టోబర్ 4: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం సాగుతున్నదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి ఆమె పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల, మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి, శంకర్‌పల్లి మండల కేంద్రంలో మహిళలకు బతుకమ్మ చీరలు, వృద్ధులకు ఆసరా పింఛన్ పత్రాలు, స్పోర్ట్స్ కిట్లను యువతకు పంపిణీ చేశారు. అదేవిధంగా చేవెళ్ల మండల కేంద్రంలో రూ.50 లక్షలతో చేపట్టనున్న డీసీఎంఎస్ గోదాము నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీలో రూ.1.80 కోట్లతో నిర్మించిన ఆడిటోరియం, మోకిలాలో నూతన గ్రామపంచాయతీ భవనం, మిర్జాగూడలో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగుతున్నదని..దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని కొనియాడారు. ప్రతి ఇల్లూ ఏదో ఒక ప్రభుత్వ పథకంతో లబ్ధి పొందుతున్నదని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఇంటింటికీ శుద్ధి చేసిన తాగునీరు అందుతున్నదన్నారు. పల్లెప్రగతి కార్యక్రమంతో రాష్ట్రంలోని 12 వేల గ్రామాల రూపు రేఖలు మారాయని చెప్పారు. కోట్లాది రూపాయలతో వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతివనాలు, హరితహారం నర్సరీలు, గ్రామీణ యువతకు అనువుగా ఉండేందుకు క్రీడా మైదానాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా చేనేత చీరలను పంపిణీ చేస్తున్నట్లు.. వితంతువులకు ఆసరాపథకం ద్వారా పింఛన్‌ను సర్కారు మంజూరు చేస్తున్నదన్నారు. అంతేకాకుండా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఇతోధికంగా కృషి చేస్తున్నదన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్తుతోపాటు రైతుబంధు, రైతుబీమా, విత్తనాలు, ఎరువులను నిల్వ ఉంచేందుకు గోదాములను నిర్మించిందన్నారు. సీఎం కేసీఆర్ కృషితో అన్నదాతలు తమ పంటలను సాగు చేసుకుంటూ ఆనందంగా జీవిస్తున్నారని మంత్రి సబితారెడ్డి అన్నారు. రైతు రాజుగా మారి గర్వంగా జీవిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లోనూ ఎమ్మెల్యే కాలె యాదయ్యకు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులకు మంత్రి సూచించారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల చైర్మన్ నారాయణ, ఆయా మండలాల ఎంపీపీలు విజయలక్ష్మి, గునుగుర్తి నక్షత్రం, గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీలు మాలతి, కాలె శ్రీకాంత్, గోవిందమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు వెంకటరంగారెడ్డి, పాపారావు, వైస్ చైర్మన్ వెంకటేశ్, బీఆర్ఎస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు ప్రభాకర్, మహేందర్‌రెడ్డి, గోపాల్, వాసుదేవ్‌కన్నా, వైస్ ఎంపీపీలు శివప్రసాద్, మమత, ఎంపీడీవోలు హిమబిందు, సంధ్య, వెంకయ్య, మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, సర్పంచులు గాయత్రి, సులోచన, విజయలక్ష్మి, సురేందర్, అనూష, శైలజారెడ్డి, నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, గోపాలకృష్ణ, అంజన్‌గౌడ్, నర్సింహులు, సత్తయ్యగౌడ్, హన్మంత్‌రెడ్డి, నరేందర్, నాగార్జున రెడ్డి, ఉప సర్పంచ్ ఇనాయత్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, మల్లారెడ్డి, పాండు, నర్సింహులు, యాదయ్యగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్యరెడ్డి, గిరిధర్‌రెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, జహంగీర్, ఉప సర్పంచ్ యాదయ్య, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, వెంకటేశ్, కృష్ణ, మహేశ్, మాధవగౌడ్, రఘువేందర్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఇంద్రాసేనారెడ్డి, ఫరీద్, వెంకట్‌రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, వెంకటేశ్, కాంత్‌రెడ్డి, సర్పంచులు సుమిత్రామోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, లలితానర్సింహ, సర్పంచ్ వినీత, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు నరోత్తంరెడ్డి, వైస్ ఎంపీపీ మమత, చిలుకూరు సర్పంచ్ స్వరూప, ఎల్మగూడ సర్పంచ్ కుమార్, ఎంపీటీసీ అంజయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి, నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, గణేశ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రావూఫ్, మాజీ వైస్ చైర్మన్ రాజు, జయవంత్, సుధాకర్‌యాదవ్, నర్సింహాగౌడ్, ప్రవీణ్, శేఖర్, వివేక్, ఉదయ్, రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, మోహన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, శంకర్య, రాంచంద్రయ్య, యాదగిరి, రాము లు, షాబాద్ దర్శన్, పరమేశ్, రమేశ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: కౌకుంట్లలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

### బీఆర్ఎస్‌లో చేరిక..

బీఆర్ఎస్ పార్టీ కందుకూరు మండల ఉపాధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో చేవెళ్ల మండలంలోని దెబ్బడగూడ గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్, బీజేపీ బూత్ లెవల్ అధ్యక్షుడు గణేశ్‌దేవ్, సీనియర్ నాయకులు రామకృష్ణ, సునీల్, శ్రీకాంత్, మహేశ్, మధు తదితరులు మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ కందుకూరు మండల మహిళా విభాగం నాయకురాలు విజయ, జైత్వారం ఎంపీటీసీ సురేశ్ పాల్గొన్నారు.

### ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించాలి

చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమల్లో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని.. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేవెళ్ల నియోజకవర్గం ఊహించని విధంగా అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్నదన్నారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని వారు కోరారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమం

● రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి మహేందర్‌రెడ్డి

వికారాబాద్, అక్టోబర్ 4: బతుకమ్మ వేడుకలతో ఈ ప్రాంత సంస్కృతీసంప్రదాయాలను ప్రపంచానికి చాటిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భవనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లాలో 2.73 లక్షల మంది మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం వికారాబాద్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్‌తో కలిసి ఆయన మహిళలకు బతుకమ్మ చీరలు, గ్రామీణ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జిల్లాలో క్రీడా ప్రాంగణాలు పూర్తైన 574 గ్రామ పంచాయతీలు, పలు వార్డులతో కలిపి రూ.3.13కోట్లతో 626 యూనిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 18 వేల గ్రామ పంచాయతీలకు రూ.100 కోట్లతో క్రీడా పరికరాలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, డీఆర్డీవో కృష్ణన్, ఆర్డీవో విజయకుమారి, హనుమంతరావు, డీఈవో రేణుకాదేవి, మెప్మా పీడీ రవికుమార్, అమరేంద్రకృష్ణ, ఎంపీడీవో సత్తయ్య, నాగరాజు తదితరు లు పాల్గొన్నారు.




బతుకమ్మ చీరలు పొందిన మహిళలతో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్

షాద్‌నగర్ ప్రభుత్వ ఐటీఐ భవన నిర్మాణానికి

### రూ. 6.20 కోట్లు విడుదల

ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ) : షాద్‌నగర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల భవనం, వర్క్‌షాప్, చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 6.20 కోట్లు విడుదల చే స్తూ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. 1996లో ఏర్పాటైన ఈ కళాశాలకు ఇప్పటి వర కు పక్కా భవనంలేదు. దీంతో భవనంతోపాటు వర్క్‌షాప్, చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు విడుదల చేసినట్టు కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణీ కుముదిని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రాష్ట్రం దేశానికే ఆదర్శం

● మంత్రి మహేందర్‌రెడ్డి ● తాండూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

తాండూరు, అక్టోబర్ 4: సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలో రూ.102.28 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం సబ్బండ వర్ణాలకు సంక్షేమ పథకాలను అందించి.. దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. తాండూరు – కర్ణాటక పల్లెలకు మధ్య దూరం ఒక్క అడుగే అయినా అభివృద్ధి, సంక్షేమంలో ఎంతో తేడా ఉందన్నారు. ఒక అడుగు తాండూరు వైపు వేస్తే పచ్చని పంటలు, 24 గంటల కరెంటు, సమృద్ధిగా నీటితో వాగులు, చెరువులు కళకళలాడుతున్నాయన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, రూ.5 లక్షల రైతుబీమాతోపాటు మహిళల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, గర్భిణులు, బాలింతలకు అమ్మఒడి, కేసీఆర్ కిట్, గృహలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి తదితర పథకాలు మన రాష్ట్రంలో కొనసాగుతున్నాయన్నారు. అదే ఒక అడుగు కర్ణాటక రాష్ట్రం వైపు వేస్తే ఎండిన పంట పొలాలు, ఎప్పుడొస్తదో తెలియని కరెంటు, పేద రైతుల చేతుల్లో డబ్బుల్లేక పంటలు పండించలేని దుస్థితి ఉందన్నారు. ఈడొచ్చిన కూతురుకు పెళ్లి చేసే ఆర్థిక స్థోమత లేక తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు. గర్భిణులు, బాలింతలకు సరైన సౌకర్యాల్లేక ఇబ్బందులు పడుతున్న ఘటనలు ఎన్నో కనిపిస్తున్నాయన్నారు. ప్రజలను మోసం చేసే కాంగ్రెస్‌ను, కీడు చేసే బీజేపీని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరాదని సూచించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉందన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో నియోజకవర్గంలో రూ.వేల కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు.. రంగారెడ్డి–పాలమూరు ఎత్తిపోతల పథకంతో జిల్లాకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. ఆదర్శ నియోజకవర్గంగా తాండూరును అభివృద్ధి చేస్తానని హామీచ్చారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం తాండూరు ఎమ్మెల్యే పి.రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తాండూరు నియోజకవర్గం సీఎం కేసీఆర్ పాలనలో ప్రగతిపథంలో ముందున్నదన్నారు. గడిచిన తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రత్యేక నిధులు కేటాయించడంతో తాండూరులో ప్రగతి పరుగులు పెడుతున్నదన్నారు. ప్రతి గ్రామానికీ రోడ్లు, అన్ని వీధుల్లో మురుగు కాలువలు, సీసీ రోడ్లు నిర్మించామన్నారు. తాజాగా తాండూరుకు రూ.25కోట్లతో నర్సింగ్ కళాశాల, రూ.43.45 కోట్లతో 5 చెక్‌డ్యాములు, రూ.10 కోట్లతో వ్యవసాయ మార్కెట్, రూ.10.23 కోట్లతో కందనెల్లి, జినుగుర్తి, చంద్రవంచ, జుంటుపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్లు, రూ.1.35 కోట్లతో తాండూరులో గ్రంథాలయ భవనం, బషీరాబాద్‌లో రూ.60 కోట్లతో 30 పడకల దవాఖాన, రూ.7.13 కోట్లతో జూనియర్ కళాశాల, రూ.61.40 కోట్లతో నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం నిధులను విడుదల చేస్తూ జీవోలు జారీ చేయడంతో పనులకు శ్రీకారం చుట్టామన్నారు. త్వరలోనే ఇండస్ట్రియల్ పార్కుతోపాటు మరిన్ని అభివృద్ధి పనులకు ప్రారంభిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మంత్రి మహేందర్‌రెడ్డి అండ, తాండూరు ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలుస్తానన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజుగౌడ్, ఎంపీపీలు కరుణ, అనురాధ, అనిత, బాలేశ్వర్‌గుప్తా, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు పురుషోత్తంరావు, రవిగౌడ్, వెంకట్రాంరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాలకు బీఆర్ఎస్ ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.